క్లుప్తంగా

మృత్యుంజయ హోమం

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక అగస్త్యేశ్వర స్వామి ఆలయంలో ఆరుద్ర నక్షత్రం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తెల్లవారుజామున అగస్త్యేశ్వరస్వామికి మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, రాజరాజేశ్వరిదేవికి పంచామృతాభిషేకం, కుంకుమార్చన చేసి ప్రత్యేకంగా అలంకరించారు. లోకకల్యాణార్థం గణపతి, నవగ్రహ, రుద్ర, మృత్యుంజయ హోమాలను నిర్వహించి పూర్ణాహుతి సమర్పించారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

అమ్మవారికి వడిబియ్యం

అట్లూరు : పోరుమామిళ్లలో కన్యకాపరమేశ్వరి అమ్మవారికి మహిళలు వడిబియ్యం సమర్పించారు. ఏటా ఆషాఢమాసంలో ఆర్యవైశ్యులు కన్యకాపరమేశ్వరి అమ్మవారికి వడిబియ్యం సమర్పించడం ఆనవాయితీ. అందులో భాగంగా గురువారం ఆర్యవైశ్య అధ్యక్షులు విశ్వనాథుల ప్రసాద్, యువజన సంఘం అధ్యక్షులు కలువ శేఖర్, వాసవీ కన్యకామహిళా మండలి అధ్యక్షురాలు పలుకూరి రాధ, మహిళా మండలి సభ్యులు, మహిళలు పాల్గొని భక్తిశ్రద్ధలతో అమ్మవారికి వడి బియ్యం సమర్పించారు.

మార్కెట్‌లో కమిషనర్ పర్యటన

ప్రొద్దుటూరు : తాత్కాలిక కూరగాయల మార్కెట్‌లో వ్యాపారులకు వారికి కేటాయించిన స్థలంలోనే వ్యాపారం చేసుకోవాలని, రోడ్డుకు అడ్డంగా పెట్టి వ్యాపారాలు చేయకూడదని మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి తెలిపారు. గురువారం ఆయన తాత్కాలిక కూరగాయల మార్కెట్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజినీర్ శ్రీనివాసులు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు నూర్ బాషా, సుబ్బరాయుడు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికి కృషి

రాజుపాళెం : గ్రామాల్లోని ప్రజల అవసరాలను గుర్తించి వారి సమస్యలను పరిష్కరించడమే గాకుండా సంక్షేమానికి కృషి చేస్తానని ఎంపీడీఓ ఎం.రామనాథరెడ్డి పేర్కొన్నారు. రాజుపాళెం ఎంపీడీఓగా ఆయన గురువారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ ఎంపీడీఓగా పని చేసిన రమణారెడ్డి గత నెల 31న పదవీ విరమణ పొందారు. ఆ తర్వాత ప్రొద్దుటూరు ఎంపీడీఓ సూర్యనారాయణరెడ్డి ఇక్కడ ఇన్‌చార్జి ఎంపీడీఓగా ఉన్నారు. అనంతరం ఎంపీడీఓకు పలువురు అధికారులు పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

నివాళి

ప్రొద్దుటూరు : స్థానిక హౌసింగ్ బోర్డు కాలనీలో నివసిస్తున్న రిటైర్డు డీఎంహెచ్ఓ డాక్టర్ రాచంరెడ్డి గోపాల్‌రెడ్డి(84) అనారోగ్యంతో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో మృతి చెందారు. ఆయన మృతదేహాన్ని గురువారం ఉదయం హౌసింగ్ బోర్డు కాలనీలోని వారి ఇంటికి తీసుకొచ్చి అంత్యక్రియలు నిర్వహించారు. అనేక ప్రాంతాల్లో ఆయన విధులు నిర్వహించారు. పదవీ విరమణ చెందాక రోటరీ క్లబ్ తరఫున ఉచితంగా సేవలు అందించారు. విషయం తెలుసుకున్న పలువురు వైద్యాధికారులు, సిబ్బంది ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళి అర్పించారు.

సత్కారం

గోపవరం : రాష్ట్రపతి అవార్డు గ్రహీత ప్రముఖ సాహితివేత్త విద్వాన్ గానుపెంట హనుమంతరావును గురువారం కవయిత్రి మొల్ల సాహితీ పీఠం కార్యాలయంలో అరవింద్ ఫౌండేషన్, మహనీయుల ఆశయసాధన కమిటీ బద్వేలు పట్టణాభివృద్ధి సంస్థ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు గురుమూర్తి, వెంకటేశ్వర్లు, నారాయణ, శ్రీనివాసులరెడ్డి, శ్రీనివాసులు, సుభాన్‌బీ, అన్వర్‌బాష, మనోజ్‌కుమార్ పాల్గొన్నారు.

కార్మికుల హక్కులు కాలరాస్తున్న ప్రభుత్వం

ప్రొద్దుటూరు : స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ సి.రవిచంద్రారెడ్డికి గురువారం ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) పట్టణ కార్యదర్శి బి.మధు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ కేంద్ర జాతీయ కార్మిక సంఘాలు సమ్మెకు పిలుపు ఇచ్చిన నేపథ్యంలో జూలై 9వ తేదీన సమ్మెలో కార్మికులు పాల్గొంటున్నట్టు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం 44 లేబర్ కోడ్‌లను కుదించి నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చి కార్మికుల హక్కులను కాలరాసిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వెంకటలక్షుమ్మ, గురుమూర్తి, వీరమ్మ, ప్రమీల రాణి, సురేష్, రాజేష్, ప్రభాకర్, నాగేంద్ర, సాగర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగికి బదిలీ సాధారణం

కలసపాడు : ప్రభుత్వ ఉద్యోగికి బదిలీ సర్వసాధారణమని పోరుమామిళ్ల సీఐ డి.శ్రీనివాసులు అన్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో పని చేస్తున్న కానిస్టేబుళ్లు రామాంజనేయులు, ఓబులేసు, మోమిన్, శ్రీనివాసులు, రవితేజ వివిధ పోలీస్ స్టేషన్లకు బదిలీ అయిన సందర్భంగా గురువారం సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ తిమోతి, సిబ్బంది పాల్గొన్నారు.

బదిలీ కానిస్టేబుళ్లకు సన్మానం

అట్లూరు : పోరుమామిళ్ల పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ బదిలీ అయిన నలుగురు కానిస్టేబుళ్లకు సీఐ శ్రీనివాసులు, ఎస్ఐ కొండారెడ్డి శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. పోరుమామిళ్ల పోలీస్‌స్టేషన్‌లో పని చేస్తూ పి.ఓబులయ్య బద్వేలు అర్బన్‌కు, వెంకట సుబ్బయ్య బద్వేలు అర్బన్‌కు,ఎం.బాలనరసింహులు ఖాజీపేటకు, వై.రాజశేఖర్, బి.కోడూరు పోలీస్ స్టేషన్‌లకు బదిలీ అయ్యారు.

వార్డులోకి వెళ్తే.. ప్రజలు చెప్పుతో కొట్టేలా ఉన్నారు!

- అధికారులపై టీడీపీ కౌన్సిలర్ ఆగ్రహం
- బిల్లులు ఎందుకు చేయలేదో జవాబివ్వండి
- కమిషనర్‌ను నిలదీసిన వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్
- దద్దరిల్లిన మైదుకూరు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం


కమిషనర్‌ను నిలదీస్తున్న వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్లు


మాట్లాడుతున్న టీడీపీ కౌన్సిలర్ రాధా కృష్ణ

మైదుకూరు : 'సమస్యలను పరిష్కరించకుండా వార్డులోకి వెళితే ప్రజలు నన్ను చెప్పుతో కొట్టి, మెడలో చెప్పుల దండ వేసేలా ఉన్నారు' అని తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్ కుర్రా రాధాకృష్ణ మున్సిపల్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మైదుకూరులోని మున్సిపల్ కార్యాలయంలో గురువారం చైర్మన్ మాచనూరు చంద్ర అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ప్రజా సమస్యలను ఎందుకు పరిష్కరించడం లేదని ఓ వైపు వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్లు, మరో వైపు టీడీపీ కౌన్సిలర్లు ఒక్క సారిగా.. కమిషనర్‌ను, మున్సిపల్ అధికారులను నిలదీయడంతో కౌన్సిల్ సమావేశం దద్దరిల్లింది. 15వ వార్డు కౌన్సిలర్ రాధాకృష్ణ మాట్లాడుతూ ఒక బీసీ అభ్యర్థిగా కౌన్సిలర్‌గా పోటీ చేసి గెలిచానని.. ప్రజల సమస్యలు పరిష్కరించలేక ఎందుకు పోటీ చేశానా అని అనిపిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. వార్డులోని సమస్యలను పరిష్కరించాలని దిగజారి అడుక్కోవాలా అనిపిస్తోందన్నారు. వార్డులో వీధిలైట్లు వేయాలని ఐదు రోజుల కిందట సిబ్బందిని అడిగితే పట్టించుకోలేదని అన్నారు. అధికారుల అవసరాలు తీర్చుకోవడానికేనా మున్సిపాలిటీ.. ప్రజల సమస్యలను తీర్చేందుకు కాదా అని నిలదీశారు. ఎవరి ఇళ్లలో పని చేస్తున్నారో తెలియడం లేదన్నారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే సమస్యలను పరిష్కరిస్తామని ప్రజలకు చెబుతూ వచ్చానని, టీడీపీ అధికారంలోకి వచ్చినా ప్రజల సమస్యలను పరిష్కరించలేకున్నానని వాపోయారు. అజెండాలో అధికారులకు కుర్చీలు, ఏసీలు కొనుగోలు చేసేందుకే ప్రతిపాదనలు పెడుతున్నారని విమర్శించారు. కౌన్సిలర్లతో సంప్రదించి వారు చెప్పిన సమస్యల పరిష్కారం కోసం అజెండా తయారు చేయాలని ఎన్ని సార్లు చెప్పినా మార్పు లేదన్నారు.

ప్రజల సమస్యలు పరిష్కరించలేనందుకు సిగ్గుగా ఉంది

ప్రజల సమస్యలను పరిష్కరించలేక కౌన్సిలర్‌గా ఉన్నందుకు సిగ్గుగా ఉందని 17వ వార్డు కౌన్సిలర్ బీఎస్ నాగేశ్వరి అన్నారు. వార్డులో అన్నక్యాంటీన్ పనులు నిర్వహించామని, అది ప్రారంభమై నెలలు గడుస్తున్నా కూడా ఇంత వరకు బిల్లులు ఎందుకు చేయలేదని నిలదీశారు. అసలు ఎం.బుక్‌లో పొందుపరిచారా అని ప్రశ్నించారు. వార్డులో తాగునీటి సమస్య ఉన్నా వీధి లైట్లు వెలగకపోయినా ఏమీ చేయలేకున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యాలయంలో ఏసీల రిపేర్లకు, కంప్యూటర్ల రిపేర్లకు నిధులు కావాలంటూ ఎన్ని సార్లు అజెండాలో ప్రతిపాదనలు పెడతారని ప్రశ్నించారు.

బిల్లులు ఎందుకు చేయలేదో జవాబివ్వండి

తాము చేసిన పనులకు బిల్లులు ఎందుకు చేయడం లేదో చెప్పాలని 22వ వార్డు కౌన్సిలర్ ఎం.వెంకటసుబ్బన్న కమిషనర్ శ్రీనివాసులరెడ్డిని నిలదీశారు. తాను మున్సిపాలిటీ మొదటి పాలకవర్గం సమయంలో 7వ వార్డు కౌన్సిలర్‌గా చేసిన పనులకు ఇంత వరకు బిల్లులు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కోర్టుకు వెళ్లి మంజూరు చేయించుకున్నా ఇంత వరకు బిల్లులు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. బిల్లులు చేయవద్దని మిమ్మల్ని ఎవరైనా ఒత్తిడి చేస్తున్నారా జవాబు చెప్పాలన్నారు. బిల్లులు చేయకపోతే అర్ధనగ్నంగా ఇక్కడే ధర్నా చేస్తానని హెచ్చరించారు. అదే సమయంలో 12వ వార్డు కౌన్సిలర్, వైస్ చైర్మన్ మహబూబ్ షరీఫ్ తామేమైనా పనులు చేయకుండా దొంగ బిల్లులు పెట్టామా, ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. వైఎస్సార్‌సీపీ అని పక్కన పెడుతున్నారా అన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక మున్సిపాలిటీలో 40 కొత్త మోటార్లు, పంపులు, ఇతర పరికరాలను తెప్పించి పాత వాటి స్థానంలో అమర్చామని తెలిపారు. తొలగించిన పాత మోటార్లు, పంపులు, ఇతర మెటీరియల్ ఏమయ్యాయని ప్రశ్నించారు. 9 నెలల కిందట జరిగిన సమావేశంలో ఫిర్యాదు చేసినా ఇంత వరకు అతీగతి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలో ప్రజలకు మౌలిక వసతులు లేవని, వ్యక్తిగత పనులపై పట్టణానికి వచ్చే ప్రజలకు కనీసం మూత్రశాలలు కూడా లేవన్నారు. స్థానిక పోస్టాఫీసు పక్కనున్న ఒక్క మూత్రశాలను కూడా పగలగొట్టారని తెలిపారు. మున్సిపాలిటీ ఉన్నది ప్రజలకు సౌకర్యాలు కల్పించడానికి కాదా అని నిలదీశారు. కడప రోడ్డులో తెగిపోయిన గండి వద్ద ఆక్రమణలు జరుగుతున్నా ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. కమిషనర్ శ్రీనివాసులరెడ్డి వివరణ ఇస్తూ బిల్లుల చెల్లింపులో పార్టీల వివక్ష ఏమీ లేదన్నారు. ఏఈ లాగిన్‌లోకి రాగానే బిల్లులను చేస్తామని తెలిపారు. తెగిపోయిన గండి వద్ద జరుగుతున్న ఆక్రమణలపై తహసీల్దార్, సబ్ రిజిస్ట్రార్‌కు లెటర్ పెట్టామని పేర్కొన్నారు. నీటి పథకాలకు సంబంధించిన పాత మోటార్లు, పంపులు ఇతర పరికరాలు ఎక్కడికి వెళ్లలేదని భద్రంగా ఉన్నాయని తెలిపారు. మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర మాట్లాడుతూ వివక్షతో బిల్లులు చేయలేదని ఆరోపించడం అర్థరహితమని అన్నారు. బిల్లులు చేయడం వల్లే మంజూరు అయ్యాయని తెలిపారు. ప్రజలకు సౌకర్యాలు కల్పించడంలో, సమస్యలను పరిష్కరించడంలో అధికారులు అలసత్వం వీడాలని హెచ్చరించారు. సక్రమంగా పనిచేయకపోతే ఉపేక్షించేది లేదని తెలిపారు. సమయపాలన పాటించాలన్నారు. సమావేశంలో కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

5న ఆలయ భూమి వేలం

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక చెన్నకేశవ స్వామి ఆలయంలో జూలై 5న శనివారం ఉదయం 10.30 గంటలకు వేలం పాట నిర్వహించనున్నట్లు ఈఓ జగన్‌మోహన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉప్పాగులో ఉన్న సర్వే నంబర్ 152/బీలోని 10.06 ఎకరాల వ్యవసాయ భూమికి సంబంధించి మూడేళ్ల కాల పరిమితికి గుత్తకు వేలం పాట నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. వేలంలో పాల్గొనే వారు రూ.5 వేల డిపాజిట్ చెల్లించాలని సూచించారు. పాట ముగిసిన వెంటనే హెచ్చు పాటదారుడు ఒక సంవత్సరం గుత్త చెల్లించాలని తెలిపారు.

జీవాలకు నట్టల నివారణ మందు

బ్రహ్మంగారిమఠం : మండలంలోని సోమిరెడ్డిపల్లె పంచాయతీ శ్రీరామనగర్‌లో గురువారం ప్రాంతీయ పశువైద్యశాల బి.మఠం సహాయక సంచాలకులు డాక్టర్ వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో 925 జీవాలకు నట్టల నివారణ మందు తాగించారు. ఈ కార్యక్రమంలో జీవాల కాపరులు, పశువైద్య సిబ్బంది, పాల్గొన్నారు. బి.మఠం పర్యటనలో ఉన్న ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్ అక్కడికి వెళ్లి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం, ప్రాంతీయ పశువైద్యశాల భవన నిర్మాణం స్థితిగతులు అడిగి తెలుసున్నారు. పశు వైద్యశాలకు ప్రహరీ, అదనపు గదులు కావాలని పశువైద్య అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో పశువైద్య అధికారులు, సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

దోమల నిర్మూలనతో మలేరియా నివారణ


ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యులు, సిబ్బంది

చాపాడు : దోమల వ్యాప్తి జరగకుండా, వాటిని నిర్మూలించడం వల్ల మలేరియాను నివారించవచ్చని జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శశిభూషణ్‌రెడ్డి పేర్కొన్నారు. మలేరియా మాసోత్సవాల్లో భాగంగా గురువారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 'దోమ పుట్టకూడదు–దోమ కుట్టకూడదు' అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివప్రసాద్‌రెడ్డి, సీహెచ్ఓ మహదేవ్ యాదవ్, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు, పీహెచ్ఎన్ సుకన్య, ఎంపీహెచ్ఈఓ రాఘవయ్య, సూపర్‌వైజర్‌లు బాబురెడ్డి, ప్రసాద్, లావణ్య, ఎఫ్‌పీసీ పర్యవేక్షకులు భాస్కర్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శ్మశాన వాటిక కోసం స్థల సేకరణ


శ్మశాన వాటిక కోసం స్థలాన్ని పరిశీలిస్తున్న ఆర్డీఓ సాయిశ్రీ

రాజుపాళెం : మండలంలోని టంగుటూరు గ్రామ ఎస్సీ కాలనీ ప్రజల అవసరాల నిమిత్తం శ్మశాన వాటిక కోసం జమ్మలమడుగు ఆర్డీఓ సాయిశ్రీ గురువారం భూమిని పరిశీలించారు. శ్మశానం కోసం స్థలం లేదని ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాజులరెడ్డికి ఎస్సీ కాలనీ ప్రజలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే ఎస్సీ కాలనీ ప్రజలకు శ్మశాన వాటిక స్థలం ఏర్పాటు చేయాలని, అందుకు సంబంధించి భూ సేకరణ చేయాలని తెలపడంతో ఆ మేరకు ఆర్డీఓ సాయిశ్రీ, తహసీల్దార్ వెంకటేశ్వర్లుతో కలిసి స్థలాన్ని పరిశీలించారు. ఈ భూమి శ్మశాన వాటికకు అనువుగా ఉందా, ఇక్కడికి వచ్చేందుకు దారి వివరాలను వారు తెలుసుకున్నారు. ఈ శ్మశాన వాటిక కోసం గ్రామానికి చెందిన రైతు 1.13 ఎకరాల భూమిని ఇస్తానని చెప్పడంతో ఆ మేరకు ఆర్డీఓ భూమిని పరిశీలించారు. అనంతరం గ్రామంలోని చౌకదుకాణాన్ని ఆర్డీఓ తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఆర్ఐ హుస్సేన్ రెడ్డి, వీఆర్ఓ సరళ, సర్వేయర్లు శివ, శివకుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

సూపరింటెండెంట్, ఆర్‌ఎంఓలకు సన్మానం


సూపరింటెండెంట్, ఆర్‌ఎంఓలను సన్మానిస్తున్న హాస్పిటల్ సిబ్బంది, యూనియన్ నాయకులు

ప్రొద్దుటూరు క్రైం : ప్రొద్దుటూరు జిల్లా ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్‌గా డాక్టర్ రూపానంద్, సీఎస్ ఆర్ఎంఓగా డాక్టర్ గోపాల్ నియమితులయ్యారు. జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్‌గా ఉన్న డాక్టర్ శ్రీవాణి ఇటీవల బదిలీ అయిన విషయం తెలిసిందే. కొత్తగా నియమితులైన సూపరింటెండెంట్, సీఎస్ ఆర్ఎంఓలకు గురువారం ఏపీ హంస జిల్లా అధ్యక్షుడు బండి రాజారత్నం, తాలుకా గౌరవాధ్యక్షురాలు ఎస్ సరళమ్మ, ఏపీజీఈఏ తాలుకా సెక్రటరి డి రామచంద్రయ్య, డాక్టర్ కవిత, పారామెడికల్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారిని సన్మానించారు.

మన చేతుల్లోనే ఆరోగ్యం

ప్రొద్దుటూరు క్రైం : మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని డాక్టర్ హిమబిందు తెలిపారు. టీబీ ముక్తిభారత్ కార్యక్రమంలో భాగంగా వైఎంఆర్ కాలనీ పట్టణ ఆరోగ్య కేంద్రం, టీబీరోడ్డు సచివాలయాల్లో జరుగుతున్న సర్వేను వైద్యాధికారి హిమబిందు గురువారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ శోభారాణి, టీబీ సూపర్‌వైజర్ రాజారత్నం, హెల్త్ విజిటర్ సిద్దారెడ్డి, కమ్యూనిటీ ఆర్గనైజర్ ఎంపీసుబ్బారెడ్డి, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

బి.మఠంలో అభివృద్ధి పనులకు ప్రణాళిక


అభివృద్ధి పనుల మ్యాపును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే, అధికారులు

బ్రహ్మంగారిమఠం : ప్రముఖ క్షేత్రం, మండల కేంద్రమైన బ్రహ్మంగారిమఠంలో అభివృద్ధి పనులకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్ ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం ఆయన బి.మఠంలో పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బి.మఠంను అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఇందుకోసం బి.మఠం నాల్గురోడ్ల కూడలిని ఇప్పుడు ఉన్న దాని కన్నా.. ఇంకా వెడల్పు చేయాలని అధికారులను ఆదేశించారు. పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ అభివృద్ధికి సహకరిస్తే చేస్తామన్నారు. ప్రధానంగా నాల్గురోడ్ల కూడలిలో బస్‌షెల్టర్, జాతీయ పతాకం, బ్రహ్మంగారి విగ్రహం, డ్రైనేజీ వంటివి తక్షణం చేయాల్సి ఉందన్నారు. మఠం దేవస్థానం పరిధిలో ఉన్న స్థలాల్లోని కట్టడాలను తొలగించాలని మేనేజర్‌కు తెలిపారు. ప్రభుత్వం ద్వారా చేసే పనులకు తక్షణం నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభిస్తామన్నారు. పీఆర్ డీఈఈ మధు, రెవెన్యూ, ఎండోమెంట్, ఎన్ఆర్‌జీఎస్, ఎంపీడీఓ తదితర అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే చర్యలు

బద్వేలు : బద్వేలు మున్సిపాలిటీలో ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని బద్వేలు రెవెన్యూ డివిజనల్ అధికారి చంద్రమోహన్ తెలిపారు. పట్టణ పరిధిలోని కమ్మలమ్మ కాలనీ సమీపంలో అంబేడ్కర్ భవన్ దగ్గర చెన్నంపల్లె పంచాయతీ పరిధిలో సర్వే నంబర్ 1773లో 0.15 సెంట్ల స్థలాన్ని ఆక్రమించి అక్రమ కట్టడాలు నిర్మించారు. స్థానికులు బుధవారం దురాక్రమణ దారులపై చర్యలు తీసుకోవాలని ఆర్డీఓకు వినతి పత్రం అందించారు. గురువారం ఉదయం అక్రమ కట్టడాలను పరిశీలించిన ఆర్డీఓ చంద్రమోహన్ వాటిని కూల్చి వేయాల్సిందిగా తహసీల్దారు ఉదయ భాస్కర్‌రాజును ఆదేశించారు. వెంటనే ఆయన జేసీబీ తీసుకుని వెళ్లి అక్రమ కట్టడాలను కూల్చి వేశారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాల్లో అక్రమ కట్టడాలు ఎవరు నిర్మించినా కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. అక్రమ కట్టడాల కూల్చివేత కార్యక్రమంలో ఆర్ఐ, వీఆర్ఓ, రెవెన్యూ సిబ్బంది పాల్గొ న్నారు.

పశువైద్య శిబిరం

ప్రొద్దుటూరు రూరల్ : మండలంలోని చౌడూరు గ్రామంలో గురువారం ఏర్పాటు చేసిన ఉచిత పశువైద్య శిబిరం విజయవంతమైంది. ఈ శిబిరంలో చౌడూరు పశువైద్యాధికారి డాక్టర్ దస్తగిరమ్మ పశువులు, గొర్రెలు, మేకలకు వైద్య చికిత్సలు చేశారు. 1950 గొర్రెలకు, మేకలకు నట్టల నివారణ మందు తాపించినట్లు ఆమె పేర్కొన్నారు. దీని వల్ల జీవాలలో వ్యాధి నిరోధక శక్తి పెరిగి సరైన వయసులో సరైన బరువు పెరిగి గొర్రెల కాపరులకు లబ్ధి చేకూరుతుందన్నారు.

ఇళ్లు ఖాళీ చేయాలని నోటీసులు ఇవ్వడం తగదు

ప్రొద్దుటూరు : ఇళ్లు ఖాళీ చేయాలని పేదలకు అటవీ శాఖాధికారులు నోటీసులు ఇవ్వడం దుర్మార్గమని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఇర్ఫాన్ బాషా అన్నారు. గురువారం మండలంలోని ఈశ్వర్‌రెడ్డి నగర్‌లో ఆయన పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దశాబ్దాలుగా ఇక్కడ నివాసం ఉంటున్న వారికి అటవీశాఖాధికారులు ఖాళీ చేయాలని నోటీసులు ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వం జారీ చేసిన నోటీసులనుమానవతా దృక్పథంతో పునరాలోచించి వెనక్కి తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ వారికి న్యాయం జరిగే వరకు పోరాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు గోసంగి వెంకటసుబ్బారెడ్డి, డీసీసీ కార్యదర్శి ఎల్లయ్య, సోషల్ మీడియా ఇన్‌చార్జి అబ్బాస్, ఖలందర్, షామీర్, మౌలాలి, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి


నిరసన తెలుపుతున్న సీఐటీయూ నాయకులు, శానిటేషన్ వర్కర్లు

ప్రొద్దుటూరు క్రైం : కడప రిమ్స్‌లో ఇటీవల తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, హాస్పిటల్ యూనియన్ గౌరవాధ్యక్షుడు రాఘవ డిమాండ్ చేశారు. జిల్లా ఆస్పత్రి ఆవరణలో గురువారం శానిటేషన్ కార్మికులతో కలిసి వారు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఇటీవల కారణం లేకుండానే కాంట్రాక్టర్ బాలనాగిరెడ్డి రిమ్స్‌లో పని చేస్తున్న కార్మికులను తొలగించారని, వీరిని తిరిగి విధుల్లోకి తీసుకోకపోతే జిల్లా వ్యాప్తంగా విధులను బహిష్కరించి సమ్మెలోకి వెళ్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షురాలు రత్నమ్మ, ప్రధాన కార్యదర్శి గంగాధర్, కోశాధికారి మహేష్, కమిటీ సభ్యులు మల్లికార్జున, నరసింహులు, ప్రసాదు, రాణి, మల్లమ్మ పాల్గొన్నారు.

పోరుమామిళ్లలో ఆందోళన

అట్లూరు : రిమ్స్‌లో విధులు నిర్వహిస్తున్న ముగ్గురు కార్మికులు సక్రమంగా జీతాలు ఇవ్వాలని అడిగినందుకు.. వారిని విధుల నుంచి తొలగించడం తగదని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బైరవప్రసాద్ అన్నారు. కార్మికుల తొలగింపును నిరసిస్తూ పోరుమామిళ్లలోని సీఐటీయూ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు రఫాయిల్, సుందరయ్య, జమాల్, రత్నమయ్య, నారాయణ, బీబీ, మేరి తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం మైనార్టీ నాయకుడికి ఎమ్మెల్సీ పరామర్శ


అబ్దుల్ హమీద్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి

అట్లూరు : అనారోగ్యంతో చికిత్స పొంది విశ్రాంతి తీసుకుంటున్న ముస్లిం మైనార్టీ నాయకుడు అబ్దుల్ హమీద్‌ను ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి పరామర్శించారు. పోరుమామిళ్ల పట్టణంలోని ముస్లిం కోటకు చెందిన వైఎస్సార్‌సీపీ ముస్లిం మైనార్టీ నాయకుడు అబ్దుల్‌హమీద్ కాళ్లకు ఆస్పత్రిలో వైద్యం చేయించుకుని తన స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటుండగా గురువారం ఎమ్మెల్సీ వెళ్లి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపై అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప మండలాధ్యక్షుడు సీఎం బాషా, జెడ్పీటీసీ సభ్యుడు ముత్యాలప్రసాద్, రంగసంద్రం సర్పంచు చిత్తా రవిప్రకాశ్‌రెడ్డి, జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ రాళ్లపల్లి నరసింహులు, జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు రాజీవ్‌బాషా, జిల్లా మేధావి కమిటీ ఎగ్జిక్యూటీవ్ మెంబర్ గాజులపల్లి రవిచంద్రారెడ్డి, జిల్లా పంచాయతీరాజ్ విభాగం కార్యదర్శి సిద్ధమూర్తి రాజారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చాపాటి నారాయణరెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు ఇషాక్, జిల్లా రైతు విభాగం ప్రధాన కార్యదర్శి నాగసుబ్బారెడ్డి, నియోజవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు పాదిలి మస్తాన్, ఏరియా బూత్ కన్వీనర్ ఇలియాజ్, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షుడు సాయినారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతతో సుపరిపాలన సాధ్యం


మాట్లాడుతున్న జెడ్పీ డిప్యూటీ సీఈఓ సుబ్రహ్మణ్యం

ప్రొద్దుటూరు రూరల్ : మహిళా సాధికారతతోనే సుపరిపాలన సాధ్యమని జెడ్పీ డిప్యూటీ సీఈఓ సుబ్రహ్మణ్యం తెలిపారు. మండలంలోని ఎంపీడీఓ కార్యాలయ సభాభవనంలో గురువారం మహిళా సర్పంచ్‌లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. మహాత్మాగాంధీ, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించి వారి సాధికారతతో సుపరిపాలన అందించాలన్నారు. మహిళా నాయకత్వంలో మార్పు రావాలన్నారు. నాయకత్వాన్ని బలోపేతం చేసేందుకు ఈ శిక్షణా తరగతులు దోహదపడుతాయన్నారు. మహిళా సర్పంచ్‌లు తమకున్న సమస్యలపై చర్చించి వాటిని ఏవిధంగా పరిష్కరించాలో ఈ శిక్షణా తరగతుల ద్వారా అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సూర్యనారాయణరెడ్డి, ప్రొద్దుటూరు, చాపాడు, దువ్వూరు, జమ్మలమడుగు, కొండాపురం మండలాల మహిళా సర్పంచ్‌లు పాల్గొన్నారు.

మా సమస్య పరిష్కరించండి

- కొండా సింగరయ్యమాన్యంలో నిర్మాణదారుల వినతి
- సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే

బ్రహ్మంగారిమఠం : ప్రముఖ క్షేత్రం శ్రీపోతులూరు వీరబ్రహ్మేంద్రస్వామి మఠం సమీపంలో 5.70 ఎకరాలు కొండా సింగరయ్యస్వామికి చెందిన మాన్యం ఉంది. అందులో దాదాపు 150 మంది కట్టడాలను నిర్మించుకున్నారు. దేవదాయ ధర్మదాయ శాఖ ఆధీనంలో ఉన్న ఆ స్థలంలో అక్రమ కట్టడాలను గత 30 ఏళ్లుగా నిర్మించుకున్నారు. ఈ నేపథ్యంలో గురువారం బి.మఠంకు వచ్చిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్‌ను సింగరయ్య మాన్యంలో నిర్మాణాలు చేపట్టిన వారు కలిశారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యేతో మాట్లాడుతూ గత కొన్ని ఏళ్లుగా స్థలాలు తీసుకొని గృహాలు నిర్మించుకున్నామని తెలిపారు. కొంత మంది ఖాళీ స్థలాలు ఏర్పాటు చేసుకున్నారని పేర్కొన్నారు. ఇప్పుడు ఎండోమెంట్ అధికారులు స్థలాలు స్వాధీనం చేసుకోవడంతోపాటు కట్టడాలను కూల్చివేస్తామని అంటున్నారన్నారు. 'మీరు మమ్మల్ని కాపాడాలి' అంటూ నిర్మాణదారులు ఎమ్మెల్యేను కోరారు. ఎండోమెంట్ అనుమతుల ద్వారా ప్రతి సెంటు స్థలానికి సెటిల్‌మెంట్ కింద ఏర్పాటు చేస్తే చెల్లిస్తామన్నారు. అలా కాకుండా ప్రతి సెంటుకు లీజ్ విధానం ఏర్పాటు చేస్తే చెల్లించలేమన్నారు. కోర్టు ఆదేశాలు వచ్చాయని ఎండోమెంట్ అధికారులు ఇప్పటికే 10 కుటుంబాలకు కరెంట్, నీరు కట్ చేయించారన్నారు. ఇలాగే ఉంటే తమకు ఇబ్బందులు వస్తాయని తెలిపారు. స్పందించిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్ మాట్లాడుతూ పూర్తిగా తాను తెలుసుకున్నాక, ఏమి చేయాలనేదానిపై పరిశీలిస్తానన్నారు. దేవదాయ ధర్మాదాయశాఖకు చెందిన భూములు, స్థలాలు ఆక్రమించుకున్న వారు ఎవరైనా వాటిని స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వం కఠిన నిర్ణయాలు తీసుకుందన్నారు. మరి ఈ స్థలం ఏ విధానంలో ఉందో తెలుసుకుంటా అన్నారు. ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోయి పరిష్కారం చేయిస్తానని వారికి హామీ ఇచ్చారు. పార్టీలకు అతీతంగా అందులో ఎవరు ఉన్నా అందరికీ న్యాయం జరిగేలా చూస్తానన్నారు. ఈ కార్యక్రయంలో మండల టీడీపీ అధ్యక్షుడు చెన్నుపల్లె సుబ్బారెడ్డి, అమగంపల్లె సురేష్, పూసల భాస్కర్, ఎస్సార్ శ్రీనివాసులరెడ్డి, వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలతో జీవితం నాశనం


ప్రొద్దుటూరులో మాట్లాడుతున్న డీఎస్పీ పి.భావన


బద్వేలులో ర్యాలీ నిర్వహిస్తున్న వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, విద్యార్థులు

ప్రొద్దుటూరు క్రైం : మత్తు పదార్థాలకు బానిస అయితే జీవితం నాశనం అవుతుందని డీఎస్పీ పి.భావన తెలిపారు. ప్రొద్దుటూరు పోలీసుల ఆధ్వర్యంలో గురువారం ప్రపంచ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినం సందర్భంగా విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. శివాలయం సెంటర్ నుంచి అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ వరకు ర్యాలీ జరిగింది. అనంతరం హైస్కూల్ మైదానంలో డ్రగ్స్ వాడకంపై నిర్వహించిన అవగాహన సదస్సులో డీఎస్పీ మాట్లాడారు. ఎవరైనా గంజాయి లాంటి మాదక ద్రవ్యాలను విక్రయించినా, వాడినా పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ వినోద్, జిల్లా ఆస్పత్రి సూపరింటెంటెంట్ రూపానంద్, ట్రైనీ డీఎస్పీ భవాని, ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ కమిటీ సభ్యుడు డాక్టర్ వరుణ్‌రెడ్డి, సీఎస్ ఆర్ఎంఓ గోపాల్, సీఐలు సదాశివయ్య, బాలమద్దిలేటి, రామకృష్ణారెడ్డి, గోవిందరెడ్డి, దేవకుమార్, ఎస్ఐలు ధనుంజయుడు, రాఘవేంద్రారెడ్డి, వెంకటరెడ్డి, శ్రీనివాసులు, రాజు, కళాశాలలు, పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు రూరల్ : స్థానిక ఎస్‌కేఎస్‌సీ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కామనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ హనీఫ్ బాబా, కళాశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖర్‌రెడ్డి, హెల్త్ సూపర్‌వైజర్ వరప్రసాద్, ఆప్తమాలిక్ ఆఫీసర్ తేజ, అధ్యాపకులు, ఆరోగ్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

రాజుపాళెం : రాజుపాళెంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఎస్ఐ వెంకటరమణ, పోలీసులు పాల్గొన్నారు.

1972 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేయండి

మైదుకూరు : మైదుకూరులో మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎవరైనా మత్తు పదార్థాలను అమ్ముతున్నట్టు తెలిస్తే 1972 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని డీఎస్పీ రాజేంద్ర ప్రసాద్ కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యావ్, తహసీల్దార్ రాజసింహ నరేంద్ర, అర్బన్ సీఐ కేవీ రమణారెడ్డి, ఖాజీపేట సీఐ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

చాపాడు : స్థానిక ఉర్దూ హైస్కూల్‌లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మత్తు పదార్థాలు మానండి జీవితాన్ని కాపాడుకోండి అనే అంశంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఐసీడీఎస్ సీడీపీఓ సయ్యద్ ముంతాజ్ బేగం, సూపర్‌వైజర్లు ప్రవీణ, హెచ్ఎం కమలనాథ్‌శర్మ, ఉపాధ్యాయ సిబ్బంది రామలక్ష్మి, ఫైరోజ్ అహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

సత్ప్రవర్తనతో మెలగాలి

బద్వేలు అర్బన్ : ప్రతి ఒక్కరూ సత్ప్రవర్తనతో మెలిగాలని అర్బన్, రూరల్ సీఐలు ఎం.రాజగోపాల్, నాగభూషణ్ పేర్కొన్నారు. బద్వేలులో ఎక్సైజ్, రెవెన్యూ, మున్సిపల్ శాఖల అధికారులతోపాటు కళాశాలల, పాఠశాలల విద్యార్థులతో కలిసి పోలీసులు ర్యాలీ చేపట్టారు. స్థానిక జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల నుంచి ఆర్టీసీ బస్టాండు వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం నాలుగు రోడ్ల కూడలిలో అవగాహన సదస్సు నిర్వహించారు. బద్వేలు, గోపవరం తహసీల్దార్లు ఉదయభాస్కర్ రాజు, త్రిభువన్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వి.వి.నరసింహారెడ్డి, ఎక్సైజ్ సీఐ బి.సీతారామిరెడ్డి, ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సుబ్బారెడ్డి, ఎస్ఐలు సత్యనారాయణ, శ్రీకాంత్, రామకృష్ణ, వెంకట సురేష్, జయరామిరెడ్డి, జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జీవి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.